
ఆంధ్రప్రభ

ప్రసూతి ఆసుపత్రికి నాప్‌కిన్ వెండింగ్ మిషన్ బహుకరణ

తిరుపతిహెల్త్, జూన్ 21 (ప్రభన్యూస్) మహిళలు ఎదుర్కొనే నెలసరి సమస్యల పరిష్కారానికి శానిటరీ నాప్‌కిన్ వెండింగ్ మిషన్ చక్కని చేయూతనిస్తుందని ప్ర భుత్వ ప్రసూతి ఆసుపత్రి పర్యవేక్షకురాలు డాక్టర్ భారతి అన్నారు. ప్రసూతి ఆసుపత్రికి గురువారం రుయాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చినబాబు కోరిక మేరకు మెడికో అబ్రాడ్ సంస్థ డైరెక్టర్ లావణ్య, శానిటరీ నాప్‌కిన్ వెండి ంగ్ మిషన్ అందించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు నెలసరి మూడు రోజుల్లో ఎన్నో సమస్యలకు లోనవుతున్నారని, ఆర్థికంగా లేకపోవడం వల్లనో, అవగాహన లేమితోనే ఇప్పటికే ఆ మూడురోజులు పాతవస్త్రాలే ఉపయోగిస్తున్నారన్నారు. చాలామంది నిరక్షరాస్యులు పాత వస్త్రాలు ఉపయోగించడం వల్లన గర్భకోశ వ్యాదులకు గురవుతున్నారని



శానిటరీ నాప్‌కిన్ వెండింగ్ మిషన్ అందిస్తున్న డాక్టర్ లావణ్య, నిహార్‌పాల్ట్

ఆవేదనవ్యక్తం చేశారు. రుతుక్రమంలో ఉపయోగించడానికి ఎన్నోరకాల నాప్‌కిన్లు అందుబాటులో వున్నాయని, ఎక్కువమంది వాటిని వాడేందుకు ముందుకు రాలేక పోతున్నారన్నారు. రుయా అభివృద్ధి కమిటీ సభ్యులు చినబాబు మాట్లాడుతూ ప్రసూతి వైద్యశాలలోమందులతో పాటు నాప్‌కిన్‌లకు డబ్బులు వెచ్చిం చలేనివారు ఎంతోమంది ఉంటారని, ఇలాంటివారికి డాక్టర్ లావణ్య శానిటరీ నాప్‌కిన్ వెండింగ్ మిషన్ అందించారన్నారు. అవసరమైన వా రు 5 రూపాయల నాణెం ఈ మిషన్‌లో వేసి నాప్‌కిన్ పొందవ చ్చని తెలిపారు.. కార్యక్రమంలో యూరప్ దేశం గోమెల్, స్టేట్ మెడికల్ వర్శిటీ వైస్ డీన్ ఇహార్ పాల్ట్ , ఎస్వి మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌కుమార్, రుయా ఆర్ఎంఎ శ్రీహరి, ఎస్వి మెడికల్ కాలేజి పిఆర్వో కిరణ్, రుయా, ప్రసూతి బ్లడ్ బ్యాంక్ మెడికలాఫీసర్ పాహిం హరిత, గోపి, హేమాద్రి, జితేంద్ర, అశోక్, నర్సింగ్ పర్యవేక్షకులు, హెడ్ నర్సులు పాల్గొన్నారు.

Page No:- 2, Date: 22/06/2018, Friday
Chitoor Edition